సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
శుక్రవారం 07 మార్చి 2025 , పేజీలు 04
అదిలాబాద్ - మంచిర్యాల
సూర్య
www.suryaa.com
★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్



# శాంతిభద్రతలకు అవరోధమయ్యే భూసమస్యలపై తక్షణ చర్యలు



## - జిల్లా కలెక్టర్ కుమార్ దీవక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో శాంతిభద్రతలకు అవరోధంగా మారే భూ సంబంధిత సమస్యల పరిష్కారంపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యల పరిష్కారం దిశగా మండల, సబ్-డివిజన్, జిల్లా స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయి కమిటీలో తహశిల్దార్, ఎస్. హెచ్. ఓ.లు ఉంటారని, నివాస ప్రాంతాలు,నిర్మాణ అనుమతులు,సరైన అనుమతులు లేని అక్రమ కట్టడాలపై మండల పంచాయతీ అధికారి, మున్సిపల్ కమీషనర్లను ప్రత్యేక అధికారులుగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.మండల కమిటీ ప్రతినిధులు ప్రతి సోమవారం ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 2 గం.ల వరకు అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి రిజిస్టర్లో వివరాలు నమోదు చేసి గ్రీవెన్స్ నంబర్ కేటాయిస్తారని తెలిపారు. దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారించడం జరుగుతుందని, కనీసం 15 రోజులు, గరిష్టంగా 21 రోజులలోగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కోర్టులో పరిష్కారమయ్యే సమస్యలపై సంబంధిత అర్జీదారులకు అవగాహన కల్పించి తగు సూచనలు చేయడం జరుగుతుందని తెలిపారు. మండల పరిధిలోని రెవెన్యూ,పోలీస్,మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు కమిటీ సూచనలు అనుసరించాలని తెలిపారు.సబ్ డివిజన్ స్థాయిలో రాజస్వ మండల అధికారి,ఎ.సి.పి.లు ఉంటారని, మండల స్థాయి కమిటీ పనితీరును 15రోజులకు ఒకసారి పరిశీలిస్తారని,సమస్యల పరిష్కారంలో మండల కమిటీకి తగు సూచనలు చేస్తారని,

మిగితా..2లో


### వానరాల దండుతో

# రైతుల కష్టాలు వర్ణనాతీతం



**దిలావర్పూర్ మార్చ్ 7 సూర్య మేజర్ న్యూస్**

పంట చేనులలో వానరాల దండు బీభత్సం సృష్టిస్తున్నాయి ఆరుగాలం శ్రమించి పంట చేతికొస్తుంది అనగా వానరాల బెడదతో రైతన్నలకు కంటి మీద కునుకు లేకుండా పోయింది యాసంగి పంట గా పత్తి తొలగించి మొక్కజొన్నను వేసుకున్న రైతులు వానరాల నుంచి పంటను రక్షించుకునేందుకు ఆపసోపాలు పడవలసి వస్తుంది ఉదయం నుంచి రాత్రి వరకు ఎటువైపు నుంచి వానరాలు వచ్చి పంటను నాశనం చేస్తాయని బాధతో వ్యవసాయక్షేత్రం నుంచి ఇంటికి వెళ్లలేని పరిస్థితి వచ్చింది కొన్ని సందర్భాలలో వానరాల గుంపు అధికంగా ఉంటే దాడులకు కూడా తెగబడుతున్నాయి వాటి నుంచి రక్షణ కొరకు వ్యవసాయ క్షేత్రాలలో కుక్కలను ఏర్పాటు చేసుకున్నప్పటికీ వానరాల దండు అధికంగా వచ్చినప్పుడు మాత్రం వాటి నుంచి రక్షించుకోవడం కష్టంగా మారింది వానరాల నుంచి పంటను రక్షించుకోవాలంటే తప్పనిసరిగా ఒక వ్యక్తి ఉండాల్సి వస్తుంది అని కాపలా ఉంచాలంటే అధికంగా డబ్బులు అడుగుతున్నారని అందుకే అన్ని పనులు మానుకొని వ్యవసాయ క్షేత్రంలోనే ఉంటున్నామని రైతులు అంటున్నారు కుక్కలు మరియు కర్రల సహాయంతో వెంబడించి దూరం పారదోలిన కూడా కొన్ని గంటల్లోనే మళ్లీ వచ్చి పంటలను నష్టం చేస్తున్నాయని సంబంధిత అధికారులు స్పందించి వానరాల బెడదను తొలగించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు






# పదవ తరగతి పరీక్షలపై సమీక్షా సమావేశం


## - పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ,సూర్య మేజర్ న్యూస్**

పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,విద్యాశాఖ అధికారులతో పదవ తరగతి పరీక్షలపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షల్లో జిల్లాలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆదేశించారు.గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో నిలుస్తూ వచ్చామని,ఈ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు.ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. నిరంతరం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ, విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేయాలన్నారు.పరీక్షల కోసం సన్నద్ధానికి ప్రత్యేకంగా సమయసారిణి రూపొందించాలన్నారు.విద్యార్థులను మానసికంగా దృఢంగా చేసి పరీక్షలపై భయాన్ని తొలగించాలని తెలిపారు. పాఠాలను సులభంగా గుర్తుంచుకునేవిధంగా మెలుకువలు నేర్పించాలన్నారు.సబ్జెక్టుల వారిగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులచే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు.పరీక్షలు సమీపిస్తున్నందున వంద శాతం విద్యార్థులు తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, తరచూ పాఠశాలకు హాజరు కాని విద్యార్థులను గుర్తించి ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులతో మాట్లాడి తరగతులకు హాజరయ్యేలా చూడాలన్నారు.ఉపాధ్యాయులు అధికారులు,ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణ, ఉపాధ్యాయుల,విద్యార్థుల హాజరు శాతానికి సంబంధించిన వివరాల నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. మార్కులను సులువుగా సాధించేందుకు అవకాశం ఉన్న గ్రాఫ్‌టేబుల్స్, పటాలు, తదితర విషయాలలో విద్యార్థులకు మెలుకువను నేర్పించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, ఎంఈఓలు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# వేసవి దృష్ట్యా ఉపాధి హామీ కూలీల రక్షణకు చర్యలు



## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాదు ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ :**

వేసవికాలం దృష్ట్యా పని ప్రదేశాలలో ఉపాధి హామీ కూలీల రక్షణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం ఎల్లారం శివారులో గల వ్యవసాయ చేనులో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొనసాగుతున్న పనులలో ఉపాధి హామీ కూలీల రక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ ప్రాంతాలలో త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, ఎండ తీవ్రత దృష్ట్యా నీడ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఉపాధి హామీ పనులకు జాబ్ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ హాజరు కావాలని, ఆదిశగా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం ఉపాధి కూలీలతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బానోత్ దత్తారాం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రస్థాయి సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నర్సరీలోని ప్రతి మొక్కను సంరక్షించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాదు,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలో నాటేందుకు అవసరమైన మొక్కలను నర్సరీలలో సిద్ధం చేయాలని, ప్రతి మొక్కను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం అంకుశాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆకస్మికంగా సందర్శించి మొక్కల నిర్వహణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నర్సరీలలో పెరుగుతున్న ప్రతి మొక్కను సంరక్షించాలని తెలిపారు. మొక్కల రక్షణ పై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీటిని అందిస్తూ రక్షించాలని తెలిపారు. పంచాయితీ, గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు.



నర్సరీ నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన గ్రామపంచాయతీ కార్యదర్శి కవితకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బానోత్ దత్తారాం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు అవరోధమయ్యే భూసమస్యలపై తక్షణ చర్యలు- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**
డివిజన్ స్థాయిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత మండల స్థాయి కమిటీకి సిఫారసు చేసి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటారని తెలిపారు. జిల్లా స్థాయి కమిటీలో జిల్లా కలెక్టర్, డి.సి.పి. ఉంటారని, మండల, సబ్ డివిజన్ స్థాయి దరఖాస్తుల ప్రక్రియపై నెలవారి సమీక్ష నిర్వహిస్తారని, 21 రోజులలో పరిష్కారం కాని దరఖాస్తులను జిల్లా స్థాయి కమిటీకి పంపించాలని తెలిపారు. నకిలీ/ తప్పుడు ధృవపత్రాలుగా అనిపించినట్లయితే తదుపరి చర్యల కొరకు జిల్లా స్థాయి కమిటీకి పంపించాలని తెలిపారు. కమిటీల సంబంధిత పనితీరు, ఫిర్యాదులు, సందేహాల నివృత్తి కొరకు జిల్లా స్థాయిలో కాల్ సెంటర్ ఏర్పాటు చేసి 08736-250106 నంబరు అందుబాటులో ఉంచడం జరుగుతుందని, ప్రజలు తమ సమస్యలను కమిటీల ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కమిటీకి సంబంధించిన అధికారులు నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, విధులలో నిర్లక్ష్యం,అలసత్వంవహిస్తేచర్యలుతీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## బ్లూ కోర్ట్, పెట్రో కార్ విధి నిర్వహణలో మహిళా పోలీస్ సిబ్బంది

**సోన్, మార్చి 6 సూర్య మేజర్ న్యూస్:**
జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు, సిఐ నవీన్ కుమార్, ఎస్సై గోపి ప్రోత్సాహంతో మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గల మహిళా సిబ్బంది గురువారం బ్లూ కోర్ట్స్, పెట్రో కార్ విధి నిర్వహణలో భాగంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మహిళా సిబ్బంది మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మగ సిబ్బందితో పాటు మహిళ సిబ్బంది కూడా ప్రతి విధి నిర్వహణలో తాము కూడా బ్లూ కోర్ట్ పెట్రో కార్ విధులు నిర్వహిస్తున్నామని అన్నారు. విధి నిర్వహణలో



భాగంగా డయల్ 100 కు కాల్ రావడంతో, వెంటనే సంఘటన జరిగిన స్థలానికి మహిళా పోలీస్ సిబ్బంది చేరుకొని వివరాలు అడిగి తెలుసు కున్నారు. మగ సిబ్బందితో పాటు మేము కూడా ప్రతి పని విధి నిర్వహణలో ముందుంటామని, విధి నిర్వహణ మాకెంతో సంతోషంగా ఉందని, దృఢ సంకల్పంతో విధులు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ సిబ్బంది సంధ్య, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకోవాలి

### - కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ ఏరియా హెడ్ సురేష్ బాబు

**రామకృష్ణాపూర్, మార్చి 06, సూర్య మేజర్ న్యూస్.**
ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరికీ హెల్త్ ఇన్సూరెన్స్ అవసరమని కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ సీనియర్ ఏరియా హెడ్ సురేష్ బాబు అన్నారు. ఆర్కేపీ పట్టణంలో ప్రజలకు కేర్ హెల్త్ సేవలు అందుబాటులో ఉండేందుకు నూతనంగా హెల్త్ ఇన్సూరెన్స్ ప్లానర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గురువారం స్థానిక బీజోన్ సెంటర్లో హెల్త్ ప్లానర్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుకోకుండా వచ్చే ప్రమాదాలు,ఆరోగ్య సమస్యల రక్షణకు,అయ్యే ఖర్చులకు హెల్త్ ఇన్సూరెన్స్ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం మెడి లైఫ్ మంచిర్యాల ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంప్ లో సుమారు 150 మందికి ఉచిత వైద్య పరీక్షలతో పాటు మందులను అందించారు. ఈ కార్యక్రమంలో టెరిటారి మేనేజర్ విజయ్ కుమార్,మంచిర్యాల బ్రాంచ్ మేనేజర్ సతీష్ జాల,మెడిలైఫ్ వైద్యులు సతీష్,కేర్ సిబ్బంది సుజిత్,జాబు సతీష్,మెల్లెష్, గట్టెష్ తదితరులు పాల్గొన్నారు.



## ఈత చెట్ల తొలగింపు కొరకు అనుమతులు జారీ

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలోని బెల్లంపల్లి మండలం బూదకలాన్ గ్రామంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటులో భాగంగా ఈత చెట్ల తొలగింపు కొరకు అనుమతులు జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్తో కలిసి అబ్కారీ, మద్యనిషేధ, ఉద్యానవన, సింగరేణి, రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బూదకలాన్ గ్రామంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ కొరకు సింగరేణి స్థలంలో 464 ఈత చెట్ల తొలగింపు కొరకు సంబంధిత శాఖల నుండి అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. తొలగించిన చెట్లకు బదులుగా సింగరేణి భూములలో రెట్టింపు సంఖ్యలో మొక్కలు నాటాలనే నిబంధనతో అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈత చెట్లకు సంబంధించిన నష్టపరిహారం 50 శాతం భూమి యజమాని అయిన సింగరేణి సంస్థకు, 25 శాతం గీత కార్మికుల సొసైటీకి, మిగిలిన 25 శాతం ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని, ఒకవేళ సొసైటీ మనుగడలో లేనట్లయితే అబ్కారీ, మద్యనిషేధ శాఖకు



కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అబ్కారీ, మద్యనిషేధ శాఖ పర్యవేక్షకులు నందగోపాల్, జిల్లా ఉద్యానవన అధికారి అనిత, డి సెక్షన్ పర్యవేక్షకులు అరవింద్, సింగరేణి సంస్థ సీనియర్ ఎస్టేట్ అధికారి నవనీత, ఫారెస్ట్ మేనేజర్ రమణారెడ్డి, డిప్యూటీ ఎస్.ఈ. ఆర్.నరేష్, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ ఎండి. ఆసిఫ్, బెల్లంపల్లి నాయబ్ తహశీల్దార్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

### భాజపా ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుతో

## విజయోత్సవ సంబరాలు

**కాసిపేట, మార్చ్ 6, సూర్య మేజర్ న్యూస్.**
రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బిజెపి అభ్యర్థులు విజయఢంకా మోగించడంతో కాసిపేట కమలం పార్టీ మండల నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. గురువారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కాసిపేట మండలంలోని ముత్యంపల్లి బైపాస్ రోడ్ బిజెపి గద్దె వద్ద ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించిన నేపథ్యంలో బిజెపి కాసిపేట మండల నాయకుల సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా పటాసులు పేల్చి, మిఠాయిలు పంచి విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల సీనియర్ నాయకులు దేవునూరి సంతోష్ కుమార్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి, రెడ్డి బాలరాజు, మండల ఉపాధ్యక్షులు బాకీ కిరణ్, పెద్దపెల్లి శంకర్, మండల కార్యదర్శి దోమల రామచందర్, బీజేవైఎం మండల అధ్యక్షులు మెస్రం తిరుపతి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు రామటెంకి వినయ్ కుమార్, బీజేవైఎం నాయకులు చొప్పదండి విష్ణువర్ధన్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు ఇస్లావత్ సంపత్ నాయక్, పచ్చీసుబ్రభారీలు రంజిత్, తిరుపతి, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



### జిల్లా యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన

## బాలశక్తి కార్యక్రమం

### - ఆర్థిక అక్షరాస్యత సైబర్ సెక్యూరిటీ గురించి క్విజ్ కార్యక్రమం

**నిర్మల్ ప్రతినిధి ( దస్తూరాబాద్), సూర్య మేజర్ న్యూస్**
జిల్లా యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాలశక్తి కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ దస్తురాబాద్ పాఠశాలలోని విద్యార్థులకు ఎల్ డి ఎం రామ్ గోపాల్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత సైబర్ సెక్యూరిటీ గురించి క్విజ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ క్విజ్ కార్యక్రమంలో మొత్తం ఐదు జట్లు పాల్గొనగా విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే పిల్లల్లో ఆర్థిక అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే తల్లిదండ్రులకు డబ్బు యొక్క పొదుపు, పెట్టుబడి, రిస్క్, దుబారా ఖర్చులు చేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ తిరుపతి, పాఠశాల సిబ్బంది, సి ఎఫ్ ఎల్ వాలంటీర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.








# బాలికలు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని పట్టుదలతో సాధించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాదు,సూర్య మేజర్ న్యూస్ :** బాలికలు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని పట్టుదలతో సాధించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో జిల్లా మహిళ,శిశు,వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన బేటీ బచావో- భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలలో పాల్గొన్నారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలను ప్రతికించుకుందామని,వారిని ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అందరం ప్రోత్సహించాలని అన్నారు. బాలికలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని అన్నారు. విద్యార్థినులు యుక్త వయసులో వచ్చే సమయంలో మరింత వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, శరీరం దృఢంగా, ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని రంగాలలో రాణిస్తారని అన్నారు.బాలికలను కాపాడుకోవడం వారిని చదివించుకోవడంతో పాటు స్వేచ్ఛగా అన్ని రంగాలలో రాణించే విధంగా అందరం కృషి చేయాలని అన్నారు.





భేటీ బచావో - భేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 40 ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలలో ప్రత్యేక బృందం ద్వారా ప్రేరణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని అన్నారు. బాల్యవివాహాలు నిరోధించే దిశగా ప్రజలందరూ స్వచ్ఛందంగా సహకరించాలని తెలిపారు. బాలికల చదువు కుటుంబంతో పాటు దేశాభివృద్ధికి ముందడుగుని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త శారద, మాస్టర్ ట్రైనర్లు రాజేష్, సుందిళ్ల రమేష్, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీసీఐ ని పునరుద్ధరించాలి

**ఆదిలాబాద్ టౌన్ , సూర్య మేజర్ న్యూస్**

సీసీఐని పునరుద్ధరించాలి అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సీసీఐ సిమెంట్ ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని, లేనిపక్షంలో అప్పటి రైతుల నుంచి తీసుకున్న భూములను నిర్వాసితులకు తిరిగి ఇవ్వాలని సిసిఐ భూ నిర్వాసితుల సంఘం నాయకులు రాజన్న, ఈశ్వర్, దాసులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీసీఐ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం 779 ఎకరాల సాగు భూమిని ప్రభుత్వ ధరకు గతంలో కొనడం కొనుగోలు జరిగిందన్నారు



.ప్రస్తుతం ఫ్యాక్టరీలోని పాత సామాన్లు అమ్మడానికి టెండర్లు పిలవడం జరిగింది అన్నారు. ఇక్కడ భూములను ప్రైవేటు వ్యక్తులకు అమ్మడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు ఆరోపించారు. ఒకవేళ భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పితే, భూ నిర్వాసితుల శవాల నుంచి కేంద్ర ప్రభుత్వం వెళ్లాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రాజన్న మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### బెల్లంపల్లిలో ఎమ్మెల్సీ ఉపాధ్యాయ,

## పట్టుబద్రుల విజయోత్సవ సంబరాలు

**బెల్లంపల్లి, మార్చి 06, సూర్య మేజర్ న్యూస్:**

ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, జిల్లాలలో ఉపాధ్యాయ మరియు పట్టుబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించిన సందర్భంగా గురువారం రోజున బెల్లంపల్లి పట్టణంలో బీజేపీ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా ఏరియాలో టపాకాయలు కాలుస్తూ మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దార కళ్యాణి మాట్లాడుతూ ముందుగా గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ గా గెలుపొందిన అంజి రెడ్డి కి అదేవిధంగా టీచర్ ఎమ్మెల్సీగా




గెలుపొందిన మల్కా కొమరయ్యకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. 6 గ్యారంటీలు 66 అబద్దాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అబద్దాలతో గెలువలేమని మరొక్కసారి నిరుపన అయ్యింది. నరేంద్ర మోడీ అభివృద్ధి తోటే ఈ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించామని వారు అన్నారు. అలాగే భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించిన పట్టభద్రులకు, ఉపాధ్యాయులకి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కార్యకర్తలు, నాయకులకు అందరికీ కూడా ధన్యవాదాలు తెలిపారు.

### ఎల్ ఆర్ ఎస్ క్రమభద్దీకరణ ఫీజు

## 25 శాతం తగ్గింపు

**ఆదిలాబాద్ ,మార్చ్ 6,సూర్య మేజర్ న్యూస్**

ఎల్ ఆర్ ఎస్ స్కీమ్ క్రింద ప్లాట్ల క్రమబద్దీకరణ కోసం 2020 సంవత్సరంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల కొరకు ప్రభుత్వం 25 శాతం రిబేట్‌తో కూడిన చెల్లింపు విధానాన్ని తెచ్చినందున, ఎల్.ఆర్.ఎస్ క్రమబద్దీకరణ ఫీజును మార్చి నెలాఖరు లోపు చెల్లిస్తే 25 శాతం రిబేటు వర్తిస్తుందని,ఈ విషయాన్ని ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులకు వివరిస్తూ, రిబేట్ సదుపాయం సద్వినియోగం చేసుకునేలా చూడాలని గురువారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లే అవుట్ యజమానులు, డెవలపర్స్, మున్సిపల్, పంచాయితీ, రిజిస్ట్రేషన్, రెవెన్యు అధికారులతో జిల్లా పాలనాధికారి రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలా దేవితో కలిసి సమావేశం నిర్వహించి అభిప్రాయాలను సేకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనధికార లేఅవుట్ క్రమబద్దీకరణ కు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఈ నెల 31 వ తేదీలోగా చేసుకుంటే 25 శాతం రాయితీ ఇస్తుందని, జిల్లాలోని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన





నిర్ణయాలు తీసుకుంది ఎల్ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్దీకరణ చేసుకోవచ్చుని తెలిపారు.సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్దీకరిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సీవియన్ రాజు, డి ఎల్ పి ఓ ఫణీంద్ర, తదితరులు ఉన్నారు.

## నోడల్ కళాశాలగా నలంద డిగ్రీ కళాశాల గుర్తింపు

**మావల ,మార్చి 6,సూర్య మేజర్ న్యూస్**

15 మరియు 16 మార్చి, 2025 తేదీలలో నలంద కళాశాల ప్రాంగణంలో నిర్వహించబడే జాతీయ ఈవెంట్, ఆదిలాబాద్, నిర్మల్ , ఆసిఫాబాద్ జిల్లాల విద్యార్థుల కోసం "ఒక దేశం ఒక ఎన్నిక: విక్షిత్ భారత్‌కు మార్గం సుగమం" అనే అంశంపై జిల్లా స్థాయి వక్తృత్వ పోటీని నిర్వహించేందుకు దేశంలోని ఎంపిక చేసిన 300 డిగ్రీ కళాశాలల్లో అదిలాబాద్ జిల్లా లోని నలంద కళాశాల నోడల్ కళాశాలగా ఎంపిక కావడం జరిగిందనీ, ఈ ఈవెంట్ యొక్క ఉద్దేశ్యం విధాన రూపకల్పన, పాలన, జాతీయ ప్రసంగంలో యువత నిమగ్నం చేయడం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మొదటిసారిగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ పున్నారావు నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కోరారు.

### హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

**జన్నారం, మార్చి 06, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండల కేంద్రంలో ని మేదరివాడలో గల హనుమాన్ మందిరంలో గురువారం శ్రీ రాఘవేంద్ర స్వామి జన్మదినం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. రాఘవేంద్ర స్వామికి ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు నిర్వహించారు. ఈ పూజలో తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, జక్కు సత్తయ్య, గోలి చందు గుప్తా, మదం శెట్టి భూమేష్, శీలం రమేష్, రంగ శ్రీనివాస్, కొత్త వేణుగోపాల్ గుప్తాలు పాల్గొన్నారు.

### విద్యుత్ మీటర్ మోసంపై విజిలెన్స్ హెచ్చరిక

**వాంకిడి, మార్చి 6,సూర్య మేజర్ న్యూస్**

ఆసిఫాబాద్ జిల్లా విద్యుత్ వినియోగదారులకు విజిలెన్స్ పోలీసులు , విద్యుత్ శాఖ అధికారులు హెచ్చరిక జారీ చేశారు. కొంతమంది వ్యక్తులు మీటర్ తిరగకుండా చేస్తామని చెబుతూ వినియోగదారుల వద్ద డబ్బులు తీసుకొని, మీటర్‌లోని కొన్ని వైర్లను కట్ చేయడం ద్వారా మోసం చేస్తున్నట్లు గుర్తించినట్లు అధికారులు తెలిపారు.ఈ చర్యలు పూర్తిగా చట్టవిరుద్ధమని, విద్యుత్ శాఖ నిబంధనలకు విరుద్ధమని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (వి& ఎ పి టి), ఎస్.పి, అదిలాబాద్ సి.ఐ ప్రభాకర్ పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలను హెచ్చరించారు.ఈ తరహా ఘటనలు ఎదురైతే వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని విజిలెన్స్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. వినోద్ కుమార్ (సబ్ ఇన్స్పెక్టర్),ఏ. శ్రీనివాస్ (కానిస్టేబుల్) పాల్గొన్నారు.

## ఓం శాంతి నిలయంలో ఉచిత మెడికల్ క్యాంప్

### - ముఖ్య అతిథిగా హాజరైన కంది మౌనా శ్రీనివాస రెడ్డి

**ఆదిలాబాద్ టౌన్,సూర్య మేజర్ న్యూస్ :**

మన దైనందిన జీవితంలో ఆరోగ్య సమస్యలు వెంటాడుతుంటాయని, ఆర్థిక స్థోమతలేని కారణంగా కొందరు ఆస్పత్రులకు వెళ్లలేని పరిస్థితి నెలకొంటోందని, అలాంటివారి కోసం ఇలా ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి సతీమణి కంది మౌనా శ్రీనివాసరెడ్డి అన్నారు.ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజాపిత ఈశ్వరీయ బ్రహ్మకుమారీస్ విశ్వవిద్యాలయం ఓం శాంతి నిలయంలో మహారాష్ట్రలోని ఆచార్య వినోభాబావే గ్రామీణ ఆసుపత్రి వార్దా వైద్య బృందం సహకారంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిర్వాహకులు ఆమెకు ఘన స్వాగతం పలికి జ్ఞాపికతో సత్కరించారు.క్యాంపును సద్వినియోగం చేసుకుని వైద్య పరీక్షలు చేయించుకుని, అవసరమైనవారు ఉచితంగా మందులు తీసుకెళ్లాలని సూచించారు.వైద్యులు దేవుళ్లతో సమానమని, ప్రతిఒక్కరి జీవితంలో వారి పాత్ర ఎనలేనిదని కొనియాడారు. అదేవిధంగా మానసిక ఒత్తిళ్ల నుండి బయటపడేందుకు ఓంశాంతి నిలయం ఒక దివ్య క్షేత్రమని ఇక్కడకు వచ్చి ధ్యానం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రేణుకా బహెన్, ఓంశాంతి సభ్యులు ,శ్రీలేఖ,లతా టీచర్,దేశెట్టి ప్రభావతి, సోనియా మంథని,ఖయ్యూం వైద్యులు ,సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

### కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలే

# బిజెపిని గెలిపిస్తున్నాయి

### - పార్టీ మండల అధ్యక్షులు సార రమేష్ గౌడ్

**తిర్యాణి మార్చ్6 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలే బిజెపిని గెలిపిస్తున్నాయని బిజెపి పార్టీ తిర్యాని మండల అధ్యక్షులు సార రమేష్ గౌడ్ అన్నారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని స్థానిక కొమరం భీమ్ చౌరస్తాలో ఆ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచుతూ విజయోత్సవాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పైన తెలంగాణ ప్రజల్లో నమ్మకం పోయిందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు మండిపడుతున్నారని తెలిపారు. హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్న రోజులలో బిజెపి ప్రభుత్వ ఏర్పడడం ఖాయమని ఆశ భవాని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల నాయకులు సీతారాం, పులి వెంకటేష్,గేడం సుభాష్, గయంగి తిరుపతి, తోంగల తిరుపతి, భాస్కర్, వల్క శ్రీధర్, గోపాల్,హనుమంతి, కుమార్, సంతోష్, అరుణ్ గౌడ్, కేశవ్, శంకర్, మంగ రాజేష్, బాగవంత్ రావు, సార శంకర్ గౌడ్, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముధోల్ మండలంలో బిజెపి సంబరాలు

**ముధోల్,మార్చ్ 06,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి పార్టీ పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డి ఘనవిజయం సాధించడంతో నాయకుల సంబరాలు మిన్నంటాయి.మండల కేంద్రంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు ఒకరినొకరు స్వీట్ లు తినిపించుకున్నారు. వివిధ పాఠశాలలు, కాలేజీలలో పనిచేస్తున్న పట్టభద్రులతో ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు పలువురు మాట్లాడుతూ ప్రజలందరూ కమలంవైపే మొగ్గు చూపుతున్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మండల అధ్యక్షులు కొరిపోతన్న, జిల్లా కౌన్సిల్ సభ్యులు దేవోజి భూమేష్, నాయకులు తాటివార్ రమేష్,సపటోళ్ల పోతన్న, కదం సంతోష్, దర్మపురి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కేంద్రంలో
### బీజేపీ నాయకుల విజయోత్సవ సంబరాలు.

**నిర్మల్ మార్చి 6, సూర్య మేజర్ న్యూస్**


టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపొందడంతో నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నివాసంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకు కష్టపడిన ప్రతీ ఒక కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. ఈ గెలుపు కార్యకర్తల గెలుపని అన్నారు. బీజేపీకి ఓటేసిన మేధావులకు, ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాజా మాజీ జడ్పీటీసీ తక్కల రమణ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, నాయకులు పద్మాకర్, నవీన్, నరేందర్, శంకర్ పతి,గిల్లి విజయ్, రాజేష్, మార గంగారెడ్డి, నరేంద్ర చారి, నరేష్, భరత్, విజయ్తో పాటు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఇంటర్ ద్వితీయ సంవత్సరం

## పరీక్షలు నేటి నుంచి ప్రారంభం

**భైంసా టౌన్,మార్చ్ 06,సూర్య మేజర్ న్యూస్**

బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కాగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సావ పందరి పలు పరీక్ష కేంద్రాల వద్దకు వెళ్లి, విద్యార్థులకు ముఖ్యమైన సూచనలు చేయడం జరిగింది. పరీక్షలు భయపడి రాయడం కాకుండా,కష్టపడి రాయడమే కాకుండా కొన్ని మెలువవలెను నేర్చుకోవాలని తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా పరీక్ష కేంద్రంలో ఒక గంట ముందు వెళ్లి విద్యార్థులకు సంబంధించిన అన్ని సౌకర్యాలు మల్ల మూత్ర విసర్జన, మెడిసిన్, వాటర్ సౌకర్యాలు ఉన్నాయా లేదా అని గమనించి, అన్ని రకాల మినరల్ వాటర్ సౌకర్యాలను ఏర్పాటు చేసిన మేనేజ్మెంట్, ప్రిన్సిపాల్ కు విక్రమ్ కు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆర్గనైజేషన్ తరఫున ధన్యవాదములు తెలియజేశారు.



# రైలు పునరుద్ధరణకు కృషి చేసిన ఎంపి, ఎమ్మెల్యే పటాలకు పాలాభిషేకం




**మందమర్రి,మార్చ్ 6,సూర్య మేజర్ న్యూస్**

కరోనా మహమ్మారి విజృంభణ నేపథ్యంలో రద్దయిన కాజీపేట - బల్లర్ష రైలును పునః ప్రారంభానికి కృషి చేసిన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి చిత్రపటాలకు మందమర్రి పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. గురువారం మార్కెట్ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకుడు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ కాజీపేట్ నుండి బళ్లార్షకు వెళ్లే రైలు గత కరోనా సమయంలో రద్దు కాబడిందని, గత బీఆర్ఎస్ నాయకుల నిర్లక్ష్యం వల్ల కరోనా తర్వాత రైలు పునః ప్రారంభం చేయలేదని, దీనివల్ల ప్రయాణికులు, వ్యాపారస్తులు, కార్మికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యను తెలుసుకున్న పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ, చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి కలిసి గత ఐదు నెలల నుండి కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ, దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులను పలుమార్లు సమావేశమై కోరగా, స్పందించిన రైల్వే శాఖ కాజీపేట-బల్లర్ష వెళ్లే రైలు పునః ప్రారంభించారని తెలిపారు. ఈ రైలు పునః ప్రారంభం యువ నాయకుడు ఎంపి వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి వల్లనే సాధ్యమైందని, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు మండల యూత్ కార్యదర్శి బియ్యపు రవి కిరణ్, రామసాని సురేందర్, లక్ష్మణ్,ధనుక్ రాజేష్, చోటు,గణేష్, మహేష్, జీవన్, రాజేష్, చింటూ,శేఖర్, శ్రీను, సుజిత్, అశ్రఫ్, సాత్విక్, పాల్గొన్నారు.

### జిజ్ఞాస రాష్ట్రస్థాయి ప్రదర్శనలో సత్తా చాటిన

### భైంసా డిగ్రీ కళాశాల విద్యార్థులు

**భైంసా టౌన్,మార్చ్ 06,సూర్య మేజర్ న్యూస్** : "జిజ్ఞాస రాష్ట్రస్థాయి ప్రదర్శనలో పాల్గొన్న జి. ఆర్. పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు". నిన్న హైదరాబాదులోని ఇందిరా ప్రియదర్శిని కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి జిజ్ఞాస( డిగ్రీ కళాశాల విద్యార్థుల అధ్యయన ప్రాజెక్టులు) - 2025 పోటీలలో స్థానిక జి ఆర్ పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భైంసా విద్యార్థులు ఆంగ్ల విభాగంలో పాల్గొని తమ అద్భుత ప్రదర్శనను ఇచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ కర్రోల్ల బుచ్చయ్య గారు తెలియజేశారు. ఈ పోటీలలో కళాశాలకు చెందిన తృతీయ సంవత్సరం విద్యార్థులు యోగిత, కీర్తి, అంకిత, నితిన్, వంశీలు "ఆంగ్ల భాషా పదాల అసమగ్ర అనువాదం కన్నా అనులేఖనం అనువైనది" అనే అంశంపై ఆంగ్ల సహాయ ఆచార్యులు డా. రవి కుమార్, డా. శంకర్ ల మార్గదర్శకత్వంలో ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, పర్యవేక్షక ఆచార్యులకు, కళాశాల ప్రిన్సిపల్, ఆచార్యులు, సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## బిజెపి నాయకుల సంబరాలు

**చింతలమానేపల్లి,మార్చి 6 సూర్య మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని చత్రపతి శివాజీ చౌరస్తా వద్ద గురువారం భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు గెలుపొందడంతో టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. బిజెపి మండల అధ్యక్షులు డోకె రామన్న మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రపంచ దేశాలు మెచ్చుకుంటున్న పార్టీ అని భారతదేశంలో మోడీ పాలనను అన్ని దేశాలు అభినందిస్తున్నాయని అన్నారు. దేశంలో జాతీయ రహదారులు, పల్లెల్లో, పట్టణాలలో ఏ సకల సౌకర్యమైన భారతీయ జనతా పార్టీ కృషివల్లే వచ్చాయని తెలిపారు. ఢిల్లీ నుండి గల్లీ వరకు భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి బిజెపి బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపిస్తున్నారని, రాబోయే కాలంలో బిజెపి బలపరిచి అభ్యర్థులను గెలిపించడానికి కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరుతూ అదేవిధంగా మన స్థానిక ఎమ్మెల్యే సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అందరికీ సహాయ సహకారాలు అందిస్తున్నారని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నిన్నటితో ముగిసిన ఆర్టీసీ పవర్ ప్రోగ్రామ్.

**నిర్మల్ మార్చి 6, సూర్య మేజర్ న్యూస్:** ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశానుసారం డిపోమేనేజర్ ప్రతిమారెడ్డి ఆధ్వర్యములో ఫిబ్రవరి 18 నుండి 5 మార్చి వరకు కొనసాగిన పవర్ ప్రోగ్రామ్ నిన్నటితో ముగింపు చేశారు.నిర్మల్ ఆర్టీసీ ఉద్యోగులు ఎం.డి. సజ్జనార్ సందేశం శ్రద్దగా వింటూ వారు సూచించిన ప్రతి అంశం తిలకించారు.ఆచరిస్తున్నారు.సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి ఇది నాది అని పనిచేయాలని ప్రతి ఉద్యోగి సంస్థ కోసం పనిచేయాలని సంస్థ మనుగడ కొరకు పనిచేయాలని ఎం.డి. సూచించారు. డిపోమేనేజర్ ప్రతిమారెడ్డి మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ క్లాసుల ద్వారా మన ఉద్యోగులు చాలా నేర్చుకున్నారని, ఉద్యోగులలో నైపుణ్యాన్ని,సృజనాత్మకను పెంచుకోవడానికి ఈ ప్రోగ్రామ్ ముఖ్య ఉద్దేశమని ప్రయాణికుల పట్ల మర్యాదగా ఉండడం ప్రతి పని నాది అనిచేయాలని తను తెలిపారు.ముగింపు కార్యక్రమములో అసిస్టెంట్ మేనేజర్ ఐ. రాజశేఖర్,అసిస్టెంట్ ఇంజనీర్ ( ఎం ) నవీన్ కుమార్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల, కార్యకర్తల సంబరాలు

**సోన్,మార్చి6,సూర్య మేజర్ న్యూస్:** ఆదిలాబాద్,కరీంనగర్, నిజామాబాద్,మెదక్ జిల్లల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించడం తో గురువారం మండల కేంద్రంలో బిజెపి నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. టపాకాయలు పేల్చి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి నాయకులు రావులరాంనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నడు లేని విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిజీబిజీగా తిరుగుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ డబ్బులు విపరీతంగా పంపిణీ చేసినప్పటికీ, మంత్రులు ఎమ్మెల్యేలు ఈ నాలుగు ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి పీసీసీ అధ్యక్షుడు 23 మంది ఎమ్మెల్యేలు, టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిసి బిజెపి ని ఓడించడానికి అనేక కుట్రలు చేసినప్పటికీ ఉపాధ్యాయులు, పట్టభద్రులు బిజెపి పార్టీని గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రి అహంకారాన్ని మెడలు వంచి కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పడం జరిగిందని అన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుందని ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మార గంగారెడ్డి,దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, నాయకులు హరీష్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు డాక్టర్ నరేష్, మేకల అశోక్, మామిడాల సంతోష్, రాజేశ్వర్, సొన్నపేట గంగారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సాయినాథ్,పేసరి గణేష్, మనోహర్,నారాయణ,అమృత్,పోశెట్టి, రమణ,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఓసి లో పనివేళలా కుదించాలి - సురేందర్ రెడ్డి

**(శ్రీరాంపూర్, మార్చి 06, సూర్య మేజర్ న్యూస్:** వేసవికాలం దృశ్య అధిక ఉష్ణోగ్రతలు కారణంగా సింగరేణి వ్యాప్తంగా ఉన్నటువంటి ఉపరితల గనులలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సింగరేణి వ్యాప్తంగా ఉపరితల గనులలో, సిహెచ్ పిలలో పనిచేస్తున్నటువంటి సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికుల మొదటి, రెండవ బదిలీ పనివేలలు ఉష్ణ తాపాన్ని దృష్టిలో ఉంచుకొని కుదించాలని, రెస్ట్ షెల్టర్లు ఏర్పాటు చేసి విధిగా పని ప్రదేశాలలో వాటర్ స్ప్రేయింగ్ చేయాలని,అదేవిధంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని భూగర్భ గనులు, ఉపరితల గనులు, డిపార్ట్మెంట్ సందు ఉద్యోగులకు, కాంట్రాక్ట్ కార్మికులకు అతిగా ఉష్ణోగ్రతల వలన వారి యొక్క ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని వారికి విధిగా చల్లటి మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు, ఓ ఆర్ ఎస్ లు అందించాలని, సింగరేణి వ్యాప్తంగా సెక్యూరిటీ సిబ్బందికి వారి యొక్క పోస్టింగ్ల దగ్గర షెల్టర్లను, మౌలిక వసతులను మెరుగుపరచాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు పెట్టం లక్ష్మణ్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బండి రమేష్, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పొగాకు రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బెల్లంపల్లి వాసి సింగతి ఉపేందర్ కు గౌరవ డాక్టరేట్

**బెల్లంపల్లి, మార్చి 06, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి మండలంలోని పెర్కపల్లి గ్రామానికి చెందిన సింగతి ఉపేందర్ కు స్వాతంత్ర్యానికి ముందు ఆంగ్లంలో రాసిన భారతీయ నాటకాల మీద పరిశోధన చేసినందుకు గానూ ఈ నెల 1వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రకటించింది. ఉపేందర్ ఉస్మానియా యూనివర్సిటీ ఆంగ్ల విభాగ ప్రొఫెసర్ కె. ఎం ప్రవీణ పర్యవేక్షణలో "ఎర్లీ ఇండియన్ డ్రామా ఇన్ ఇంగ్లీష్: ఎ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ ప్లేస్ ఆఫ్ ప్రి ఇండిపెండెన్స్ ఎరా" అనే అంశంపై పరిశోధన జరిపి థీసిస్ ను రాసి సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.